Andhrajyothi paper clip:



హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఎ) 2013 సంవత్సరానికి మేనేజ్‌మెంట్ అవార్డులను అందజేసింది. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చేతుల మీదుగా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) అవార్డును సింగరేణి కాలరీస్ సిఎండి సుతీర్థ భట్టాచార్య, మేనేజర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును పిఇటిఎస్ పెన్నార్ ఎండి పివి రావు, ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును గోదావరి పాలిమర్స్ లిమిటెడ్ డైరెక్టర్ సి రాజేంద్ర కుమార్, లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును శాంతా సిన్హా అందుకున్నారు(కుడి నుంచి ఎడమకు).

Sakshi paper clip:

# ఇక విద్యుత్ కోతలు ఉండకపోవచ్చు

## హెచ్ఎంఏ అవార్డుల ఉత్సవంలో మంత్రి పొన్నాల లక్ష్మయ్య

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:

వర్షాలు బాగా కురుస్తుండటం, ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి పెట్టడంతో ఈ ఏడాది రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఉండదన్న ఆశాభావాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య వ్యక్తం చేశారు. గతేడాది ప్రకృతి సహకరించకపోవడం వలన తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉన్నప్పటికీ మన రాష్ట్రం రికార్డు స్థాయిలో 22 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగించుకుందన్నారు. సోమవారం హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(హెచ్ఎంఏ) వార్షిక అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రంలో చౌకగా 4జీ సర్వీసులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. 2013 సంవత్సరానికిగాను మేనేజర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకి పెట్స్ పెన్నార్ మేనేజింగ్ డెరైక్టర్ పి.వి.రావు ఎంపికయ్యారు. అలాగే లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డుకి ప్రొఫెసర్ శాంతా సిన్హాను ఎంపిక చేశారు. వీటితోపాటు ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్‌గా గోదావరి పాలీమర్స్ డెరైక్టర్ డాక్టర్ సి. రాజేంద్ర కుమార్, స్మాల్‌స్కేల్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్‌గా ఇన్‌స్మార్ట్ సిస్టమ్స్ ఎండీ ఆర్.కె.బిసెన్, యంగ్ మేనేజర్ ఆఫ్ ది అవార్డుగా ఐటీసీ బిజినెస్ మేనేజర్ ఖాలిద్ హుస్సేన్ ఖాన్, హెచ్ఆర్ మేనేజర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఏడీపీ వైస్ ప్రెసిడెంట్ విపుల్ సింగ్ ఎంపిక కాగా, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో సింగరేణి కాలరీస్ కంపెనీ ఎంపికయ్యింది. ఈ అవార్డుల కార్యక్రమంలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ అనురాగ్ శర్మతో పాటు హెచ్ఎంఏ ప్రెసిడెంట్ హేమా జైన్ తదితరులు పాల్గొన్నారు.



హెచ్ఎంఏ 41వ వార్షిక అవార్డుల్లో భాగంగా ఐటీ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ అనురాగ్ శర్మ చేతుల మీదుగా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు స్వీకరిస్తున్న శాంతా సిన్హా(ఎడమ), మేనేజర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంటున్న పెట్స్ పెన్నార్ ఎండీ పీవీ రావు(మధ్య). సీఎస్ఆర్ అవార్డు ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంటున్న సింగరేణి కాలరీస్ సీఎండీ సుతీర్థ భట్టాచార్య. చిత్రంలో హెచ్ఎంఏ ప్రెసిడెంట్ హేమా జైన్ తదితరులున్నారు.

Enadu paper clip:

# పరిస్థితులకు అనుగుణంగా మారుతుంటాం

## హెచ్ఎంఏ పురస్కారాల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నాల లక్ష్మయ్య




**కార్యక్రమంలో పాల్గొన్న పొన్నాల లక్ష్మయ్య, అనురాగ్‌శర్మ తదితరులు**

**రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే:** వచ్చే ఏడాది రాష్ట్రంలో విద్యుత్తు సమస్య ఉండదని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని పేర్కొన్నారు. హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ) 41వ వార్షిక పురస్కారాల ప్రదానోత్సవం సోమవారం ఫ్యాప్సీ హాల్‌లో జరిగింది. మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రసంగిస్తూ రాజకీయ నాయకులకు మేనేజ్‌మెంట్‌తో సంబంధం పెద్దగా ఉండదని, పరిస్థితులకు అనుగుణంగా మారుతామన్నారు. నా దృష్టిలో నా భార్య ఉత్తమ మేనేజ్‌మెంట్ నిపుణురాలు అని పేర్కొన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో సగటు మనిషి ఆదాయం మూడింతలు పెరిగిందన్నారు. నాణానికి రెండు వైపులున్నట్లే ప్రభుత్వం 'సంక్షేమం-అభివృద్ధి'ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. దేశ, రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామిక రంగం కీలకపాత్రను పోషిస్తోందన్నారు. అనంతరం నగర పోలీసు కమిషనర్ అనురాగ్ శర్మ మాట్లాడుతూ పోలీసులకు ఒక ప్రణాళిక అంటూ ఏమి ఉండదు. పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు రచించుకుంటూ ముందుకు సాగుతామన్నారు. అంతా కలిసి కట్టుగా పనిచేస్తే ఆశించిన లక్ష్యాలను సాధించగలమని, అప్పుడు మేనేజర్ల అవసరమే ఉండదని పేర్కొన్నారు. హెచ్ఎంఏ గౌరవ అధ్యక్షురాలు హేమాజైన్, గౌరవ ఉపాధ్యక్షుడు గంపా నాగేశ్వరరావు, గౌరవ కార్యదర్శి ఇ.ఎస్.ప్రసాదరెడ్డి, గౌరవ సంయుక్త కార్యదర్శి ఎం.ఆదినారాయణ, కోశాధికారి టి.టి.రెడ్డిలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

### పురస్కార గ్రహీతలు

పెన్నార్ ఇంజినీర్డ్ బిల్డింగ్ సిస్టమ్స్ ఎండీ పి.వి.రావుకు 'మేనేజర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం, ఎంటర్‌పేన్యూర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం గోదావరి పాలిమార్స్ సంచాలకులు సి.రాజేంద్రకుమార్‌కు, ఇన్‌స్మార్ట్ సిస్టమ్స్ ఎండీ ఆర్.కె.బిసన్‌కు స్మాల్ స్కేల్ ఎంటర్‌పేన్యూర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం, ఐటీసీ బిజినెస్ మేనేజర్ ఖాలీద్ హుస్సేన్ ఖాన్‌కు యంగ్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్, ఏడీపీ సంస్థ ఉపాధ్యక్షుడు విపుల్ సింగ్‌ను హెచ్ఆర్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారంతో సత్కరించారు. సింగరేణి కాలరీస్ కంపెనీకి ప్రకటించిన సీఎస్ఆర్ అవార్డు ఆఫ్ ది ఇయర్ అవార్డును ఆ సంస్థ సీఎండీ సుతీర్థ భట్టాచార్య స్వీకరించారు. ఎన్‌సీపీసీఆర్ మాజీ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ శాంతాసిన్హాకు జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించారు.

Business line paper clip:




**Hyderabad Management Awards:** P. V. Rao (left), Managing Director of Pennar Engineered Building Systems, receives the Manager of the Year Award from Ponnala Lakshmiah, Minister for IT, at the 41st Hyderabad Management Awards on Monday.
— P. V. Sivakumar

TOI paper clip:

# RAINING AWARDS

Venkat Rao M




Former chairperson of National Commission for Protection of Child Rights Prof. Shantha Sinha receiving 'Life Time Achievement' award from IT minister Ponnala Lakshmiah during the 41st Hyderabad Management Awards in Hyderabad on Monday. Pennar Engineered Building Systems Ltd managing director PV Rao was presented with the 'Manager of the Year' 2013 award while ADP Pvt Ltd vice-president and head (human resources) Vipul Singh was awarded the 'HR Manager of the Year' for 2013